క్లుప్తంగా

మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్



నిజామాబాద్ రూరల్ : మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణానికి అధికారులు మంగళవారం మార్కింగ్ నిర్వహించారు. ప్రభుత్వం అందించే రూ.5 లక్షలతో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలో లబ్ధిదారులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్, స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్



నిజామాబాద్ అర్బన్ : నగరంలో గంగస్థాన్‌లోని ఎస్సార్ డీజీ పాఠశాలలో మంగళవారం ఘనంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని పాఠశాల జోనల్ ఇన్‌చార్జి ప్రదీప్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరళ మేరీ, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి



నిజామాబాద్ అర్బన్ : ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ అన్నారు. మంగళవారం పాత కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్స్ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుదర్శన్, గంధ నాగభూషణం, ప్రవీణ్, యమునా, సత్య, మహేష్, రామచందర్, సాయిలు, ప్రశాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ తరలిన అరెకటికలు



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర అరెకటికల మహాసభకు నగరంలో కసాబ్‌గల్లీ నుంచి ఆరే కటిక యువకులు మంగళవారం వెళ్లారు. కార్యక్రమంలో శంకర్, నరేష్, రాజు, గోపి, నందు, వేణు, ప్రశాంత్, తదితరులున్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత

నిజామాబాద్ అర్బన్ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో పులాంగ్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలపై డీఈవో చర్యలు తీసుకోవాలని పలుమార్లు విన్నవించినా స్పందించలేదన్నారు. దీంతో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపామన్నారు. నాయకులు అంజలి, రంజిత్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో వాటా కోసం రాస్తారోకో



వర్ని(చందూర్): చందూరు మండలం లక్ష్మాపూర్ గ్రామానికి లక్ష్మీ సాగర్ ప్రాజెక్టులో చేపల వాటా ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం గ్రామస్తులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. లక్ష్మీ సాగర్ ప్రాజెక్టులో లక్ష్మాపూర్ గ్రామానికి 60 శాతం వాటా ఉన్నప్పటికీ మేడిపల్లి గ్రామస్తులు అన్యాయంగా వాటాను ఇవ్వడం లేదని ఆరోపించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్, మత్స్యశాఖ ఏడీ ఆంజనేయులు ఆందోళన కారులను సముదాయించి రాస్తారోకో విరమింప చేశారు. ఇరు గ్రామాల పెద్దలతో పోలీసులు, మత్స్యశాఖ అధికారులు సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- లబ్ధిదారులకు చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి/నిజామాబాద్‌రూరల్ : కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి' పథకం తీసుకొచ్చిందన్నారు. మంగళవారం నగరంలోని బైపాస్ రోడ్డు లోని రూరల్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల (డిచ్‌పల్లి, ధర్పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్) కు చెందిన 295 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మహిళాభివృద్ధి జాడలేకుండా పోయిందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఆరు మండలాల తహసీల్దార్లు, కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ఎల్లన్న, నవీన్‌గౌడ్, బాలరాజ్, గంగారెడ్డి, చిన్నారెడ్డి, నాయకులు పొలసాని శ్రీనివాస్, జిల్లా అగ్గు బోజన్న, డాక్టర్ షాదుల్లా, వాసు, ధర్మాగౌడ్, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- పనుల్లో నాణ్యత పాటించాలి
- ఆర్అండ్‌బీ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



అధికారులతో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ సిటీ : బల్దియాలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను ఈనెలఖరులోపు పూర్తి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్అండ్‌బీ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడారు. టీయూఎఫ్ఐడీసీ పథకం కింద నగరంలో డివిజన్‌కు రూ.కోటి నిధులు మంజూరు చేశామని అందులో కొంతమేర పనులు పూర్తికాగా మిగతా చాలా డివిజన్లలో పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని పలుమార్లు సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకురావడంతో వెంటనే రూ.38 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈనిధులతో డివిజన్లలో సీసీ డ్రైన్లు, సీసీ రోడ్లు నిర్మించాలని అధికారులకు సూచించారు. పనులు వేగవంతం చేయడంతోపాటు నాణ్యత కూడా పాటించాలన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. నగరంలో పలుచోట్ల ఏర్పడిన గుంతలు పూడ్చాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ శ్రీమన్నారాయణ, డీఈ ప్రవీణ్, మున్సిపల్ డీఈ రషీద్ తదితరులున్నారు.

ఎయిడ్స్ బాధితులకు నైతిక మద్దతు ఇవ్వాలి

- తెయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు



మాట్లాడుతున్న తెయూ వీసీ టి.యాదగిరిరావు

తెయూ(డిచ్‌పల్లి): ఎయిడ్స్ బాధితులకు ప్రతి ఒక్కరూ నైతిక మద్దతు ఇవ్వాలని తె.యూ.వీసీ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావు సూచించారు. రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వర్సిటీ స్థాయి రెడ్‌రిబ్బన్ క్లబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ వీసీ మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్షను తగ్గించేలా కృషి చేయాలన్నారు. ప్రాణాంతకమైన ఎయిడ్స్ పై తెలంగాణ వర్సిటీ విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ప్రధానంగా విద్యార్థులు తమ గ్రామీణ ప్రాంత మురికివాడల్లో నివసించే ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని సూచించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి మాట్లాడుతూ యువత పూర్తి అవగాహనతో మెదులుకుంటే ఎయిడ్స్ వ్యాధిని కూడా పూర్తిగా నిర్మూలించే అవకాశం ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఫార్మారంగం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రాణాంతకమైన వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తెయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కే.రవీందర్‌రెడ్డి, స్టేట్ ఎన్ఎస్ఎస్ సెల్ కార్యదర్శి నరసింహ గౌడ్, జిల్లా ఎయిడ్స్ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ జి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు స్వప్న, మహేందర్, సంపత్, స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వీసీ యాదగిరి రావు చేతుల మీదుగా బహుమతులను అందించారు.

చలివేంద్రం ప్రారంభం



డిచ్‌పల్లి: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల ప్రత్యేకాధికారి యోహాన్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తో కలిసి మండల ప్రత్యేకాధికారి యోహాన్ ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రంలో మినరల్ వాటర్ అందుబాటులో ఉంచుతున్నట్లు పంచాయతీ ఈవో కిషన్ రావు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రజత్, సిబ్బంది రాము, సంతోష్, బాబా, నర్సయ్య, ప్రమోద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మందిర్ వద్ద అన్నదానం



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం సారంగాపూర్ వద్ద గల శ్రీసంకట మోచన బాల వీర హనుమాన్ మందిర్ వద్ద మంగళవారం వివేకనంద యూత్ సభ్యులు అన్నదానం చేశారు. ఈసందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివేకానంద యూత్ సభ్యులు సాయిరాం, పల్లపు అంజి, మహేష్, నాగరాజు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ గౌడ్, నగేష్, రవి, ఏ.సురేష్, హనుమంతు, భక్తులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు పెరిగిన కరువుభత్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న వనమాల కృష్ణ

నిజామాబాద్ సిటీ : బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లి శ్రామిక్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 7లక్షల మంది బీడీ కార్మికులకు ఏప్రిల్ 1 నుంచి పెరిగిన కరువు భత్యం అమలు చేయాలని బీడీ పరిశ్రమల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు అలసత్వం ప్రదర్శిస్తే, కరువు భత్యం అమలు కోసం ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.నరేందర్, కట్ల రాజన్న, రాంప్రసాద్, డి.రాజేశ్వర్, శ్రీశైలం, భీమన్న పాల్గొన్నారు.

వినియోగదారుల చైతన్య సదస్సులు నిర్వహించాలి



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న అపర్ణ, నాయకులు

నిజామాబాద్ సిటీ : అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవాల వాల్ పోస్టర్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ అపర్ణ, నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవారోత్సవాలు ఈనెల 15 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.వినియోగదారుల హక్కుల పరిరక్షణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ క్రియాశీలక పాత్ర వహిస్తుందన్నారు. వినియోగదారుల చైతన్య సదస్సును పాఠశాల, కాలేజీ స్థాయిలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, ప్రవీణ్, మహాదేవుని శ్రీనివాస్, పొడపెల్లి అనిల్, యాటకర్ల దేవేష్, గైని రత్నాకర్, వియస్ వర్మ, రాజుల రామనాథం, ప్రవళిక, గడప రవి కుమార్ పాల్గొన్నారు.

తెయూ పేరు మారిస్తే ఊరుకోం



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పేరు మారిస్తే చూస్తూ ఊరుకోమని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ వర్సిటీ అధ్యక్షుడు జే.శివ ఆధ్వర్యంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలోని విద్యార్థులు, విద్యార్థి నాయకులు, ప్రజా సంఘాలు కలిసి జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీని సాధించుకున్నామన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ పేరును మార్చాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెయూ పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు సతీష్, మనోజ్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా

తెలంగాణ యూనివర్సిటీ పేరును మార్చాలనుకోవడం సరైంది కాదని జిల్లా పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పేర్కొన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పేరును ఈశ్వరీబాయి యూనివర్సిటీ గా మార్చాలని అనుకోవడం ప్రజల ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. ఈమేరకు తెయూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట దర్నా నిర్వహించారు. జిల్లా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెంటనే దీనిపై స్పందించి పేరు మార్చకుండా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెయూ పీడీఎస్‌యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, సాయి కిరణ్, ఆకాష్, రమ్య, ప్రవీణ, రాజు, లావణ్య, సరిత, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్లో నిలిచిన సేవలు



నిజామాబాద్ నాగారం : ఉద్యోగ, పెన్షనర్ల, జర్నలిస్టుల ఔట్ పేషంట్ (ఓపీ) సేవల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్‌లో మంగళవారం సేవలు నిలిచిపోయాయి. గత వారం రోజులుగా మందులు ఇచ్చేందుకు సరైన సిబ్బంది లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు ఆరోపించారు. ఫార్మసిస్టులు లేక మందులు ఇవ్వలేదు. మంగళవారం 200 మందికి పైగా సీనియర్ సిటిజన్‌లు గంటల తరబడి వెల్‌నెస్ సెంటర్ వద్ద పడిగాపులు కాసి వెనుతిరిగిపోయారు. వెల్‌నెస్ సెంటర్ పనితీరును మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు ఆయన విజ్ఞప్తి చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	81,492		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-11.00.4.40.10.30 ఛావా(హిందీ)-1.45, 7.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30 నారి(తెలుగు)-4.40 రా.. రాజా(తెలుగు)-10.30
స్క్రీన్-3	జిగేల్(తెలుగు)-11.00 కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30 రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00 కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15 ఛావా(హిందీ)-1.30, 10.50 సివంగి(తెలుగు)-4.50 ఛావా(తెలుగు)-7.30
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25 ఛావా(తెలుగు)-1.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50 కింగ్స్టన్(తెలుగు)-10.45
స్క్రీన్ -4	నారి(తెలుగు)-10.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10, జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు)-1.30 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20
లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)

మహిళలు ఆరోగ్యం కాపాడుకోవాలి



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ



జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతిని సన్మానిస్తున్న ఐద్వా ప్రతినిధులు



సిర్‌పూర్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో

- డీఎంహెచ్‌వో రాజశ్రీ

నిజామాబాద్ నాగారం: మహిళలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ సూచించారు. కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ పని చేయడం గొప్ప విషయమన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయంలో పని చేసే మహిళ ఉద్యోగులను సన్మానించారు.

కార్యక్రమంలో డీఎస్‌వో డాక్టర్ నాగరాజు, ఏవో రాజేశ్వర్, పీవోఎన్‌సీడీ డాక్టరు సామ్రాట్ యాదవ్, పీవోఎంసీహెచ్ డాక్టర్ సుప్రియ, డీఈ డాక్టర్ వెంకటేష్, సూపరింటెండెంట్‌లు పద్మ, వినయ్ కుమార్ , డీపీవో విశాల, డీహెచ్‌ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, సందీప్, సుమ సృజన, గంగామణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాల్లోనూ ముందుండాలి

నిజామాబాద్‌నాగారం : మహిళలు చదువులోనే కాకుండా పోరాటాల్లోనూ ముందుండాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి అన్నారు. మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై ఆమె మాట్లాడారు.

ఐద్వా మహిళా సంఘం మహిళలను చైతన్య పరచడంలో ముందుందన్నారు. ముఖ్య అతిథులతో పాటుగా మహిళా జర్నలిస్టులను, ఆర్టిజన్, అంగన్‌వాడీలను ఆశలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టు డాక్టర్ బండారి సుజాత, స్విమ్మర్ పూర్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత , స్వర్ణలత రేణుకా, కళ, రేఖ, శ్రీదేవి, విమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: మండలంలోని సిర్పూర్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను మోపాల్ మండల విద్యాధికారి గేమ్‌సింగ్ సన్మానించారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షులు లాటికర్ రాము, ఉపాధ్యాయులు టి.మోహన్, అక్బర్ భాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్ ,డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొన్నారు

నిజామాబాద్‌అర్బన్: ఎస్.ఎస్.ఆర్ డిస్కవరీ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల చైర్మన్ మారయ్య గౌడ్, సీఈవో హరిత గౌడ్ బహుమతులు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హర్షిత్ గౌడ్, ప్రిన్సిపల్ భాస్కర్ మెరిగ, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన విద్యార్థులు



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులు

నిజామాబాద్‌నాగారం: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల బయోటెక్నాలజీ , మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాలకు చెందిన విద్యార్థులు ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు.

మెడికల్ కళాశాలలోని డయాగ్నోస్టిక్ ల్యాబ్, వైరాలజీ సెంటర్, బాక్టీరియాలజీ, మైక్రోబయాలజీ కల్చర్ చేసే విధానాలను కళాశాల మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.రమ్య అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రసాద్, సాయిప్రణీత్‌లు విద్యార్థులకు చూపించారు. కార్యక్రమంలో గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రావు, మైక్రోబయాలజీ విభాగాధిపతి పి.ముత్తన్న, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి చంద్రశేఖర్, బయోటెక్నాలజీ విభాగాధిపతి టి.నరేష్‌కుమార్, అధ్యాపకులు భార్గవి, విద్యార్థులు తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



నిజామాబాద్ అర్బన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హరి సర్వోత్తమస్ అన్నారు. మంగళవారం గిరిరాజు కళాశాలలో వృక్షశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జీవవైవిధ్యం పరిరక్షణ పచ్చని పుడమికై తోడ్పాటు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎలా అనే అంశాలను వివరించారు. జీవవైద్య పరిరక్షణకు సంబంధించి అంశాలను వివరించారు. కార్యక్రమంలో గిరిరాజు కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, పునరుత్పాదకశక్తి వనరుల పాలసీ ప్రముఖుడు నర్సింహా రెడ్డి, రంగరత్నం, భరద్వాజ్, రాజేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.